జగన్మోహన్‌రావు కుటుంబానికి పరామర్శ

జగన్మోహన్‌రావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న సండ్ర

సత్తుపల్లి, జూలై 15: సత్తుపల్లి పట్టణం తోట వెంకట్రావు వీధికి చెందిన వ్యవసాయ శాఖ రిటైర్డు ఏడీ కంకిపాటి జగన్మోహన్‌రావు ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సోమవారం జగన్మోహన్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, నాయకులు రామప్ప, శ్రీనివాసరావు, ఖాసీం, రాజ్యలక్ష్మీ, పవన్, వేణు ఉన్నారు.

పెనుబల్లి, జూలై 15: మండలంలో ఇటీవల మృతిచెందిన పలు కుటుంబాలను మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సోమవారం పరామర్శించారు. మండలంలోని కుప్పెనకుంట్ల మాజీ సర్పంచ్ ఆళ్ల అప్పారావు తల్లి అన్నపూర్ణమ్మ, రామచంద్రరావుబంజరలో ఎలమర్తి నాగాంజనేయులు తండ్రి సత్యనారాయణ మృతి చెందారు. విషయం తెలుసుకున్న సండ్ర మృతుల గృహాలకు వెళ్లి వారి చిత్రపటాలకు నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, లక్కినేని వినీల్, నాయకులు మందడపు అశోక్‌కుమార్, తేజావత్ తావునాయక్, ఎస్‌కే గౌస్, కొప్పుల గోవిందరావు, ఆవిటి మారేశ్వరరావు, లగడపాటి శ్రీనివాసరావు, దొడ్డ పునేని రవి, తడికమళ్ల శేఖర్, బెల్లంకొండ చలపతిరావు, యలమర్తి శ్రీను, మరకాల వెంకీ, ఉన్నారు.

నాయకులతో మాజీఎమ్మెల్యే సమావేశం

సత్తుపల్లిటౌన్, జూలై 15: సత్తుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సోమవారం బీఆర్ఎస్ నాయకులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ పనులు సాగుతున్న తీరు, సాగునీటి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో శిలపురెడ్డి హరికృష్ణారెడ్డి, యాగంటి శ్రీను, రఫీ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు కందాల పరామర్శ


సోనీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కందాల

ఖమ్మం రూరల్, జూలై 15: పాలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు కందాల ఉపేందర్‌రెడ్డి సోమవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్‌తో కలిసి పలు గ్రామాల్లో పర్యటించారు. తొలుత మండలంలోని సత్యనారాయణపురంలో ఇటీవల మరణించిన మిట్టా సుదర్శన్ రెడ్డి, మామిళ్ల రాంరెడ్డి, కొనకళ్ల చిన్నారావు ఇండ్లకు వెళ్లి వారి చిత్రపటాల వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు. అనంతరం పొలిశెట్టిగూడెం, గోళ్ల పాడు, గొల్లగూడెం గ్రామాల్లో ఇటీవల మరణించిన షేక్ చత్తాబీ, కొండం వీరబాబు, గణపారపు వీరభద్రం, ఏదులాపురం సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్‌నాయక్ తల్లి సోని చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. గూడ సంజీవరెడ్డి, అక్కినపల్లి వెంకన్న, ముత్యం కృష్ణారావు, బండి సతీష్, గణపారపు శ్రీను, మట్టా వెంకటేశ్వరరావు, పేరం వెంకటేశ్వర్లు, షేక్ మైబెలిసాహెబ్, జీ దర్గయ్య, చుంచు జానకిరాములు, గడ్డా వీరన్న, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం, జూలై 15: మండలంలోని రాజారంలో ఇటీవల మృతి చెందిన మద్ది చిన్న అప్పారెడ్డి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. దశదిన కర్మ సందర్భంగా అప్పారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరాటౌన్, జూలై 15: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం 59 మందికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా, ఎన్కూరు, జూలూరుపాడు మండలాల అధ్యక్షులు అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, స్వర్ణ నరేందర్, మంగీలాల్‌నాయక్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పుర పాలక చైర్మన్ సూతకాని జైపాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జేవీఆర్ కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం

మాట్లాడుతున్న అకాడమిక్ కోఆర్డినేటర్ రాంబాబు

సత్తుపల్లిటౌన్, జూలై 15: స్థానిక జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు సోమవారం ఓరియంటేషన్ ప్రోగ్రాంను ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ రాంబాబు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ 2016 నుంచి డిగ్రీ విద్యావిధానంలో సీబీసీఎస్ సిస్టంను అమలుపరిచిందని, ఈ విధానంలో విద్యార్థులకు నచ్చిన సబ్జెక్టులను ఎంపిక చేసుకోవచ్చన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జేవీఆర్ కళాశాల న్యాక్ ఎ గ్రేడ్, ఐఎస్‌వో 2001-2015 సర్టిఫికెట్‌ను కళాశాల పొందిందన్నారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రామచంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ వీరన్న, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వైరా ఉపాధ్యాయుడికి సన్మానం

వైరా టౌన్, జూలై 15: ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దుతున్న, సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఉపాధ్యాయుడు దొడ్డా వరప్రసాదరావు.. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ) నేతలు సన్మానించారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన సంఘం రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా యూనియన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, సాయి శ్రీనివాస్‌లు.. వరప్రసాదరావును సత్కరించారు. సదానందంగౌడ్, సుబ్బరాజు, సైదయ్య పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

డ్రిప్ మంజూరు చేయాలని రైతు ఆందోళన
సమస్య పరిష్కారానికి ఆదేశించిన కలెక్టర్

రైతుతో మాట్లాడుతున్న కలెక్టర్

మామిళ్లగూడెం, జూలై 15 : పండ్ల తోటలు వేస్తే లాభాలు వస్తాయని చెప్పడంతోపాటు తోటకు అవసరమైన డ్రిప్‌ను రాయితీ ద్వారా ఇప్పిస్తామని అధికారులు తనను మోసం చేశారని ఓ రైతు సోమవారం గ్రీవెన్స్‌లో నిరసన వ్యక్తం చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన రైతు జంగా రవీందర్‌రెడ్డి 3.10 ఎకరాల మామిడి తోటను సాగు చేస్తున్నాడు. ఆయనకు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రాయితీలో డ్రిప్ మంజూరు చేస్తామని, లబ్ధిదారుడి వాటాగా రూ.20 వేలు చెల్లించాలని అధికారులు సూచించారు. దీంతో రైతు రూ.20 వేలు చెల్లించినప్పటికీ నేటికీ డ్రిప్ మంజూరు చేయడం లేదని ఆరోపించారు. నాటిన మొక్కలు ఎండిపోతున్నాయని వెంటనే న్యాయం చేయాలని గ్రీవెన్స్‌లో కిందకూర్చొని ఆందోళన చేశారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ స్వయంగా రైతు దగ్గరకు వచ్చి సమస్యను అడిగి తెలుసుకున్నారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వారంరోజుల్లో సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిష్కారం కాకుంటే తిరిగి తనకు సమాచారం అందించాలని కలెక్టర్ రైతుకు సూచించారు.

'గ్రీవెన్స్' వినతులను వెంటనే పరిష్కరించాలి
- మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

అర్జీలను స్వీకరిస్తున్న కమిషనర్

ఖమ్మం, జూలై 15: మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు ఇస్తున్న దరఖాస్తులకు అధికారులు వెంటనే సమాధానం ఇవ్వాలని కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు. ఆయన సోమవారం 'ప్రజావాణి'లో 27 అర్జీలను స్వీకరించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజలతో మాట్లాడుతున్న మేయర్ నీరజ

ఖమ్మం, జూలై 15: సీజనల్ వ్యాధులపై నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేయర్ పునుకొల్లు నీరజ కోరారు. నాలుగో డివిజన్ పాండురంగాపురంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి ఆమె సోమవారం పర్యటించారు. పారిశుధ్య పనుల నిర్వహణ తీరును ప్రజల నుంచి తెలుసుకున్నారు. పారిశుధ్యం, నిల్వ నీటి తొలగింపుపై ప్రజలను చైతన్యపరచాలని, దోమల నివారణకు ప్రతి రోజూ సాయంత్రం ఫాగింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, సీనియర్ ఎంటమాలజిస్ట్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ధరఖాస్తుల నమోదుకు ప్రత్యేక కేంద్రం

ఖమ్మం, జూలై 15: ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజలు దరఖాస్తు చేసేందుకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక కేంద్రాన్ని మేయర్ పునుకొల్లు నీరజ సోమవారం సందర్శించారు. లబ్ధిదారులతో ఆమె మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోజుకు 300 చొప్పున ఒక రోజు ముందే టోకెన్లు ఇవ్వాలని అధికారులకు సూచించారు. కార్పొరేటర్ మురళి పాల్గొన్నారు.

ఖమ్మం కార్పొరేషన్ ఉద్యోగి మృతి

ఖమ్మం, జూలై 15: ఖమ్మం నగర పాలక సంస్థ ఉద్యోగి కందుకూరి రాము(48) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. 43వ డివిజన్ మేకలబండ పార్క్ సమీపంలోగల ఆయన నివాసంలో మృతదేహాన్ని మేయర్ పునుకొల్లు నీరజ, 24 డివిజన్ కార్పొరేటర్ కమర్తపు.మురళి సోమవారం సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

అందరి సహకారంతో అభివృద్ధి చేశా..

పెనుబల్లి, జూలై 15: మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని ఎంపీపీ లక్కినేని అలేఖ్య అన్నారు. సోమవారం మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మండలంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అభివృద్ధి పనులకు సహకరించిన ప్రతిఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, తహసీల్దార్ గంటా ప్రతాప్, ఎంపీడీవో, ఐసీడీఎస్ ఏసీడీపీవో మెహరున్నిసా బేగం, డిప్యూటీ రేంజ్ అధికారి పీఆర్‌కే రావు, అధికారులు పాల్గొన్నారు.

వెలుగుమట్ల చెరువులో సర్వే..

సర్వే చేస్తున్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

రఘునాథపాలెం, జూలై 15: ఖమ్మం అర్బన్ మండలంలోగల వెలుగుమట్ల పెద్ద చెరువును ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సోమవారం సంయుక్తంగా సర్వే చేశారు. చెరువు శిఖంలో మట్టి తోలకాలు జరుగుతున్నాయన్న సమాచారంతో ఇరిగేషన్ అధికారులు మూడు నెలల క్రితం పరిశీలించి, హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. మట్టి తోలకాలు చేపట్టిన ఆ భూమి తమదేనంటూ కొందరు వ్యక్తులు సర్వే చేయాలని కోరారు. దీనిపై రెండు శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో సర్వే ఏడీ లూర్దు, ఇరిగేషన్ ఏఈ రాజేశ్వరరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ పాల్గొన్నారు.

భార్య, బిడ్డల హత్య కేసు నిందితుడికి రిమాండ్

రఘునాథపాలెం, జూలై 15: భార్యను, ఇద్దరు బిడ్డలను హత్య చేసిన కేసులో నిందితుడైన రఘునాథపాలెం మండలం బావోజీతండాకు చెందిన బోడా ప్రవీణ్‌ను పోలీసులు సోమవారం రిమాండ్‌కు తరలించారు. భార్య కుమారికి విషపు ఇంజక్షన్ ఇచ్చి, కుమార్తెలు క్రుషిక, కృతికలను ముక్కు-నోరు మూసి చంపినట్లు రఘునాథపాలెం పోలీసుల విచారణలో తేలింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ప్రవీణ్‌ను హత్యలకు ప్రేరేపించిన అతడి ప్రియురాలు సోనీ ఫ్రాన్సిస్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

డీఈడీ ఫీజుకు 25 వరకు గడువు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 15: డీఈడీ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఈ నెల 25వ తేదీ వరకు గడువు ఉందని డీఈఓ సోమశేఖర శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. రూ.50 అపరాధ రుసముతో ఆగస్టు 1వ తేదీ వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు.

'న్యూఇరా'లో బోనాలు

వేడుకలో స్కూల్ డైరెక్టర్లు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 15: నగరంలోని న్యూఇరా పాఠశాలలో సోమవారం బోనాల వేడుక జరిగింది. స్కూల్ చైర్మన్ ఐవి రమణారావు, డైరెక్టర్ డాక్టర్ పి.భూమేశ్వరరావు మాట్లాడుతూ...సంస్కృతి, సాంప్రదాయాలే మనిషి నడవడికి తార్కాణమని అన్నారు. బోనాల పండుగలోని ఔన్నత్యాన్ని వివరించారు. బోనాల పండుగ ఇతివృత్తంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు.

'సర్వజ్ఞ'లో మాక్ పోలింగ్

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 15: నగరంలోని సర్వజ్ఞ పాఠశాలలో సోమవారం మాక్ పోలింగ్ జరిగింది. ఎస్‌పీఎల్, ఏఎస్‌పీఎల్, క్లాస్ లీడర్లను విద్యార్థులు ఎన్నుకున్నారు. డైరెక్టర్లు రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కె.నీలిమ పాల్గొన్నారు.

అల్యూమినియం వైర్ చోరీ

వైరాటౌన్, జూలై 15: వైరా పాత బస్టాండ్ సెంటర్‌లో సోమవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి ట్రాలీ ఆటోలో ఖమ్మం వైపు వెళ్తుండగా పోలీసులు ఆపినా అతను తన ట్రాలీ ఆటోను ఆపకుండా వెళ్తుండగా వెంబడించి పట్టుకొని తనిఖీ చేశారు. ఆటోలో గ్రీన్‌ఫీల్డ్ హైవే సంస్థకు చెందిన అల్యూమినియం వైరు ఉండగా దాని గురించి విచారించగా తన పేరు మునగాల నర్సింహారావు ఇందిరమ్మ కాలనీ వైరా అని చెప్పాడు. ఈ నెల11న ఏఎంసీ మార్కెట్ ఎదురుగా ఉన్న ఫ్రెండ్స్ రెస్టారెంట్ గోదాములోని వైరు దొంగిలించానని తెలిపాడు. వైరును స్వాధీనం చేసుకుని నర్సింహారావును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఆర్ఐ మృతికి పలువురు నివాళి

మధిర, జూలై 15: మధిర మున్సిపాలిటీ ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న కందుకూరి రాము ఆదివారం మృతిచెందారు. ఆయన భౌతికకాయాన్ని సోమవారం బీఆర్ఎస్ నాయకులు సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో నాయకులు మొండితోక జయాకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, మునుగోటి వెంకటేశ్వరరావు, రాఘవరావు, బాణాల శంకర్‌చారి ఉన్నారు.

అంజమ్మకు నివాళి

తిరుమలాయపాలెం, జూలై 15: మండలంలోని సుబ్లేడులో మాజీ సర్పంచ్ బత్తుల వెంకటనారాయణ తల్లి అంజమ్మ ఇటీవల మృతిచెందింది. సోమవారం జరిగిన దశదిన కర్మకు బీరోలు సొసైటీ అధ్యక్షుడు రామసహాయం నరేష్‌రెడ్డి హాజరై ఆమె చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తంచేశారు.

రేషన్‌కార్డు నిబంధన తొలగించాలి

మధిర, జూలై 15: రైతు రుణమాఫీలో రేషన్‌కార్డు నిబంధనలు తొలగించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం మధిరలో జరిగిన రైతుసంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకుల్లో రుణం ఉన్న రైతులందరికీ రుణమాఫీ వర్తింప జేయాలని కోరారు.

ప్రిన్సిపాల్‌కు సన్మానం

ఎర్రుపాలెం, జూలై 15: ఎర్రుపాలెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా 5 సంవత్సరాలు పనిచేసి బదిలీపై నేలకొండపల్లి వెళ్తున్న మందడపు పద్మావతిని సోమవారం పేరెంట్స్ కమిటీ, టీజీపీఏ జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

వేంసూరులో మొహర్రం వేడుకలు

వేంసూరు, జూలై 15: ముస్లింల పండుగల్లో మొహర్రం పండుగ ఒకటి. పండుగను కులమతాలకు అతీతంగా అందరూ కలిసి వేంసూరులో ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. సోమవారం పీర్లను గ్రామంలో ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు

కారేపల్లి, జూలై 15: మండలంలోని మండలంలోని పేరుపల్లి, గాజులతండాలలో మొహర్రం వేడుకలు జరిపారు. గుంపెళ్లగూడెంలో మొహరం వేడుకలు జరుపుతున్నారు. కులమతాలకు అతీతంగా పీరిలను ఊరేగింపు నిర్వహించారు.

అసైన్డ్ పట్టా ఉన్నా పేదలకు భూమి అప్పగించాలి

కారేపల్లి, జూలై 15: మండలంలోని కమలాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో పేదలకు ప్రభుత్వం ఇచ్చిన అస్సైన్డ్ భూమి అక్రమణలకు గురైందని, దానిని లబ్ధిదారులకు అప్పగించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. పేదలతో పాటు, లొంగిపోయిన నక్సల్స్‌కు పునరావాసం కింద ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. అస్సైన్డ్ పట్టాలిచ్చిన అధికారులు వాటికి సరిహద్దులు చూపకపోవడంతో లబ్ధిదారులు సాగు చేయడం లేదన్నారు. అప్పటి నుంచి భూమిని కొందరు గిరిజన, గిరిజనేతరులు ఆక్రమించుకున్నారని, అస్సైన్డ్ హక్కులున్న పేదలు భూమిపై వెళ్లితే దౌర్జన్యం చేస్తున్నారని బాధితులు అఖిలపక్షాన్ని ఆశ్రయించారు. కొండబోయిన నాగేశ్వరరావు, బానోత్ బన్సీలాల్, చంద్రశేఖర్, గుగులోత్ మంగ్యానాయక్, ప్రకాశ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు న్యాయం చేయాలి

మధిర, జూలై 15: అంగన్‌వాడీ టీచర్లకు, హెల్పర్లకు రిటైర్మెంట్ సమయంలో ఇచ్చే సొమ్మును పెన్షన్, గ్రాట్యూటీ చట్ట ప్రకారం ఇవ్వాలని, అంగన్‌వాడీలకు న్యాయం చేయాలని సీఐటీయూ అనుబంధ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పిన్నింటి రమ్య అన్నారు. సోమవారం మధిర ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్క క్యాంపు కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ సిబ్బందికి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎర్రుపాలెం, జూలై 15: మండలంలోని ఇనగాలి గ్రామంలో డిప్యూటీ సీఎం భట్టి చొరవతో లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు.

ఫ్రిజ్ వితరణ

మధిర రూరల్, జూలై 15: మండల పరిధిలోని మాటూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి బెంగుళూరు వాస్తవ్యులు వేమిరెడ్డి వెంకటరెడ్డి, శివదేవి దంపతులు ఫ్రిజ్‌ను వితరణగా అందజేశారు. ఇటీవల ఆసుపత్రికి వచ్చిన వీరికి డాక్టర్ వీరబాబు ఆసుపత్రిలో మందులు నిల్వ చేసుకోవడానికి ఫ్రిజ్ అవసరం ఉందని తెలుపగా స్పందించిన వారు రూ.25 వేలు విలువ చేసే ఫ్రిజ్‌ను వితరణగా అందజేశారు.

విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపుతాం
ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి

విద్యాశాఖ అధికారులతో మాట్లాడుతున్న ఎంపీ రఘురామరెడ్డి

ఖమ్మం రూరల్, జూలై 15: తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కేంద్రీయ విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కళ్లెం వెంకటరెడ్డి, చంద్రశేఖర్, కుర్మారావు, తిప్పిరెడ్డి, ఏనుగు మహేష్, శ్రీను, నగేష్ పాల్గొన్నారు.

ఖలీల్ కుటుంబానికి పరామర్శ

ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, నన్నే సాహెబ్ చారిటబుల్ ట్రస్టు అధినేత కేకే ఖలీల్ బ్రదర్స్ కుటుంబాన్ని ఎంపీ రఘురాంరెడ్డి సోమవారం పరామర్శించారు. ఇటీవల ఖలీల్ బ్రదర్స్ మాతృమూర్తి గౌసియాబేగం మృతిచెందిన సంగతి తెలిసిందే. వరంగల్ క్రాస్‌రోడ్‌లోని ఖలీల్ స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఖమ్మం రూరల్, జూలై 15: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని యం వెంకటయపాలెం గ్రామంలో గ్రామ ప్రజలు, యవకులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై ఆయన అవగాహన కల్పించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండి, శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. పిల్లల కదలికలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సరైన మార్గంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సీఐ సూచించారు. కార్యక్రమంలో ఎస్సై రామారావు, గ్రామ పెద్దలు తాళ్లూరి వెంకటయ్య, మద్దెల నాగయ్య, నాగండ్ల ఉపేందర్, నిదిగొండ వెంకటేష్, కొట్టే రామయ్య, రెంటాల సుందర్‌రావు, కే రవి, సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లిటౌన్, జూలై 15: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం సత్తుపల్లి, కల్లూరు ప్రాజెక్టులను చెందిన అంగన్‌వాడీలు ఎమ్మెల్యే మట్టా రాగమయి క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. స్పందించిన దయానంద్ మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులు బదిలీ

బోనకల్లు, జూలై 15: మండలంలోని పంచాయతీ కార్యదర్శులను బదిలీలను సోమవారం కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించారు. 22 పంచాయతీలు ఉండగా వారిలో 11 మంది పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయ్యారు.

ఉపాధ్యాయులకు సన్మానం

మధిర రూరల్, జూలై 15: మండలంలోని మాటూరు హైస్కూల్ ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఎంఈవో వై.ప్రభాకర్ వారిని సన్మానించారు. సోమవారం పాఠశాల హెచ్ఎం చెరుపల్లి శ్రీహరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు గుంటుపల్లి రమాదేవి, వేము రాములు, బాణోతు భావ్‌సింగ్, పైల్తా లక్ష్మీని శాలువా, పూలమాలతో సన్మానించారు. ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోలా వెంకట్రావమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేషన్‌బియ్యం పట్టివేత

వేంసూరు, జూలై 15: మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో ఫ్లోర్‌మిల్లు యజమాని పరిశ లక్ష్మీనరసింహారావు అక్రమంగా తన వద్ద నిల్వ ఉంచిన 20 క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని సోమవారం వేంసూరు ఎస్సై వీరస్వామి స్వాధీనం చేసుకున్నారు. రేషన్‌డీలర్ నక్క శంకర్‌రావు పీడీఎస్ బియ్యాన్ని తక్కువ రేటుకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముతున్నాడన్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైతు రుణమాఫీ వర్తింపజేయాలి

ఎర్రుపాలెం, జూలై 15: మండలంలోని రామన్నపాలెం, ఇనగాలి, మొలుగుమాడు, శఖునవీడు, అయ్యవారిగూడెం గ్రామాల రైతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం గోసవీడులో ఉన్న ఎస్‌బీఐ బ్యాంకులో 20 సంవత్సరాలుగా రుణాలను తీసుకుంటున్నారు. ఇట్టి రుణాలను యథావిధిగా రెన్యూవల్ చేసుకుంటూ ఇప్పటి వరకు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోయే రుణమాఫీ పథకంలో ఎస్‌బీఐ గోసవీడు బ్రాంచ్‌లో రుణాలు తీసుకున్న రైతులకు వర్తింపజేసి ఆదుకోవాలని కోరుతూ ఆయ